https://archive.org/details@sudarshan_reddy౩౩౦

https://archive.org/details/@sundarachitanyam_ysreddy

ఆత్మ బంధువులకు తెలియజేయునది ఏమనగా ARCHIVE ORG. లో post చేయబడిన videos &audios&pdf books&images అన్నీ (మీకు నచ్చి నవి) మీరు download చేసికొని మీరు whatsup ద్వారా share చేసికొన వచ్చు.

HOW TO DOWNLOAD INTERNET ARCHIVE ORG. FILES ON YOUR DESKTOP: GOOGLE DRIVE UPLOADED VIDEO LINK:

https://drive.google.com/file/d/౧౩YLphZ౪HECLjxNg౨lBFhHJwj౪zMMXqff/view?usp=drive_link

THIS IS BEST ADVANTAGE WITH ARCHIVE ORG.WEB.

MY UPLOADS ARCHIVES ORG. LINK:

https://archive.org/details/@sudarshan_reddy౩౩౦

Sundara Chaitanya Telugu wiki link:

https://w.wiki/F౭kt

swami Vidyaprakashananda giri Telugu wiki:

https://w.wiki/F౮JA

VIEW OUR BHAKTI BLOG:


https://telugudevotionalswaranjali.blogspot.com/౨౦౨౬/౦౧/how-to-download-internet-archive-org.html

https://archive.org/details/@sundarachitanyam_ysreddy/lists/౧/chitanya-bhajans-

https://archive.org/details/@sudarshan_reddy౩౩౦?query=swami+Sundara+Chaitanyananda

https://archive.org/details/@sudarshan_reddy౩౩౦?query=swami+Vidyaprakashananda+giri

ఆధ్యాత్మిక హితోక్తులు



శ్రీ శుకబ్రహ్మాశ్రమము,

శ్రీ కాళహస్తి

1990

వెల [illegible]-50

దైవ ప్రార్థన

కరుణామూర్తియగు సర్వేశ్వరా! మా చిత్తము సర్వకాల సర్వావస్థలయందును నీ పాదారవిందముల యందు లగ్నమై అచంచలమైన భక్తితో కూడియుండునట్లు అనుగ్రహింపుము.

పరమ దయానిధీ! ప్రాతఃకాలమున నిద్ర లేచినది మొదలు మరల పరుండు వఱకును మనోవాక్కాయములచే మా వలన ఎవరికిని అపకారము కలుగకుండునట్లును, ఇతర ప్రాణికోట్లకు ఉపకారము చేయులాగునను సమ్మృద్ధిని దయచేయుము.

సచ్చిదానందమూర్తీ! నిర్మలాత్మా! మా యంతఃకరణమునందు ఎన్నడును, ఏ విధమైన దుష్టసంకల్పముగాని, విషయ వాసనగాని, అజ్ఞాన వృత్తిగాని, జొరబడకుండునట్లు దయతో అనుగ్రహింపుము.

వేదాంత వేద్యా! అభయస్వరూపా! మా యందు భక్తి, జ్ఞాన, వైరాగ్యబీజము లంకురించి శీఘ్రముగ ప్రవృద్ధములగునట్లు ఆశీర్వదింపుము. మరియు ఈ జన్మమునందే కడతేరి నీ సాన్నిధ్యమున కేతెంచుటకు వలసిన శక్తి సామర్థ్యములను కరుణతో నొసంగుము.

దేవా! నీవు భక్తవత్సలుడవు! దీనులపాలిటి కల్పవృక్షమవు! నీవు తప్ప నా కింకెవ్వరు దిక్కు? నిన్ను ఆశ్రయించితిని. అసత్తునుండి సత్తునకు గొనిపొమ్ము. తపస్సు నుండి జ్యోతిలోనికి తీసుకొనిపొమ్ము! మృత్యువు నుండి అమృతత్వమును పొందింపజేయుము. ఇదే మా వినతి అనుగ్రహింపుము. నీదరి జేర్చుకొనుము.

పాహిమాం, పాహిమాం, పాహిమాం, పాహి!!

ఓం తత్ సత్.

శ్రీ శ్రీ శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

ఓమ్

ఆధ్యాత్మిక హితోక్తులు

రచయిత:

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

శ్రీ శుకబ్రహ్మాశ్రమము
శ్రీకాళహస్తి.
1990

మూడవ ముద్రణ : 1990
ప్రతులు : 3000

కాపీరైటు రిజిష్టర్డు

ప్రతులకు :
మేనేజర్, Phone : 239
శ్రీ శుకబ్రహ్మాశ్రమము,
శ్రీ శుకబ్రహ్మాశ్రమము పోస్టు,
శ్రీ కాళహస్తి, (చిత్తూరు జిల్లా), (ఆం. ప్ర.)
Pin : 517640

ముద్రణ :
శ్రీ కృష్ణచిత్ర ప్రింటర్స్,
4, నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్, మద్రాసు - 600 017.
ఫోన్ : 44 12 86

పరిచయము

శ్రీ కాళహస్తి యందు సువర్ణముఖీ నదీతీరమున శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారిచే స్థాపించబడిన శ్రీ శుకబ్రహ్మాశ్రమముయొక్క ఇరువదియైదవ వార్షికోత్సవ సందర్భమున, అనగా ఆశ్రమ రజతోత్సవ సందర్భమున ఇరువదియైదు చక్కని హితోక్తులతో గూడిన ఈ చిన్న పుస్తకము భక్తుల ఉపయోగార్థము ప్రకటింపబడినది. అధ్యాత్మపథమున పురోగమనము సల్పు సాధకునుకు ఇందు తెలుపబడిన బోధలు ఎంతయో ఉపకరించగలవు. ముముక్షువు లీ హితోక్తులను సదా జ్ఞప్తియం దుంచుకొని అనుష్ఠించి తరించుదురుగాక !

ఓమ్

ఇట్లు
ప్రకాశకులు.

మోక్షద్వారే ద్వారపాలా
శ్చత్వారః పరికీర్తితాః
శమో విచారస్సన్తోష
శ్చతుర్థస్సాధుసంగమః

మోక్షసాధముయొక్క ద్వారపాలకులు నలుగురని పేర్కొనబడినది. వారు క్రమముగ ఇంద్రియ నిగ్రహము, ఆత్మతత్త్వ విచారణ, సంతుష్టి, సత్సాంగత్యము—అయి యున్నారు.

(ఈ నాలుగు సాధనలను చక్కగ ఆచరించువారికి మోక్షప్రాప్తి తప్పక కలుగగలదని భావము.)

ఓమ్

ఆధ్యాత్మిక హితోక్తులు

1. బిడ్డ ఊయెలయందు పరుండి ఏడ్చినచో తల్లి ఎక్కడ నున్నప్పటికిని అన్ని పనులు వదలుకొని పరుగెత్తుకొనివచ్చి అతని యోగ క్షేమములను విచారించునట్లు భక్తుని మొరను భగవంతుడు సదా ఆలకించుచునే యుండును. దైవముకొఱకు, ధర్మముకొఱకు పరితపించువాడే ధన్యుడు.

2. సుఖమునందుగాని, దుఃఖమునందుగాని ఎవడు తనవలెనే అందఱిని జూచుకొనునో అట్టివాడే సర్వోత్కృష్టుడు తనకు ఆకలి కలిగినచో 'ఎవరైన నాకు అన్నము పెట్టిన బాగుండును' అని యెట్లు తలంచునో, అట్లే యితరులకు ఆకలి కలిగినచో వారికి తానన్నము పెట్టవలెను. ఇట్టి ఆచరణ వేదాంతమున సాధకుడు తప్పక అభ్యసించ వలెను.

3. రోగికి మందు ప్రధానమైనను పథ్యము ఇంకను ప్రధాన మైనది. మందు సేవించినవాడు పథ్యమును గూడ చక్కగ ఆచరించిననేకాని వ్యాధి పూర్తిగ తొలగ

నేరదు. అటే కర్మయోగము, భక్తియోగము, రాజయోగము, జ్ఞానయోగములను ఔషధమును సేవించుచు, జీవకారుణ్యము, సర్వభూతదయ అను పథ్యమును గూడ చక్కగ ఆచరించుచుండవలెను.

4. యుద్ధమందు కవచధారణము యోధులకు ఆవశ్యకమైన చందమున ప్రకృతి సమరగ్రామమునందు ఆధ్యాత్మిక కవచము జీవునకు ఆవశ్యకమై యున్నది. 'రక్తమాంసములతో గూడిన ఈ క్షణిక దేహమును నేను గాను, దేహసాక్షియగు శాశ్వత ఆత్మయే నేను' అని నిరంతరము స్మరించుటయే అట్టి ఆధ్యాత్మిక కవచము అయి యున్నది.

5. ఈ శరీరము రథము వంటిది లోని పరమాత్మ రథమందలి దివ్యమూర్తి. రథముపై మమత్వముంచక, రథాంతర్గతుడగు పరమాత్మయందే దృష్టిని కేంద్రీకరించవలయును. ఉపాధికి సంబంధించిన సుఖదుఃఖములను తనపై ఆరోపించుకొనక తాను సర్వసాక్షియైన ఆత్మయే యని భావించి నిస్సంగుడై వ్యవహరించవలెను.

6. శరీరము మట్టితో చేయబడిన ఒకానొక యిల్లు. అది సొంత ఇల్లు కాదు. అద్దెకొంప, అద్దె ఇండ్లలో శాశ్వత నివాసము సాధ్యపడదు. ఏదియో యొక కాలములో

లేవవలసినదే. కాబట్టి జీవితము అంతముకాక పూర్వమే ఆత్మసాక్షాత్కారమను లక్ష్యమును త్వరితముగ సాధించి వేయవలయును.

7. మానవునికి కలుగుచున్న దుఃఖమంతటికిని కారణము (దేహాదిరూప) ఉపాధితోటి తాదాత్మ్యమే అయి యున్నది. తాను దేహాతీతుడగు ఆత్మయే యని తెలిసికొని దేహమును సాక్షిగా చూడగల్గుటను అభ్యసించినచో దుఃఖమంతయు పటాపంచలై పోగలదు.

8. ఈ అనంత బ్రహ్మాండ కుహరమునుగూర్చి విచారించుచు సాధకుడు తనలో తానిట్లు వితర్కించుకొనవలెను. "ఈ అనంతాకాశములో మన సూర్యుడెంత! సూర్యునిచెంత నలుసువలె గోచరించు ఈ భూమి యెంత! భూగోళములో ఆసియాఖండ మెంత! ఆసియాఖండములో భారతదేశమెంత! భారతదేశములో ఆంధ్రప్రాంతమెంత! ఆంధ్రప్రాంతములో నా జిల్లా యెంత! నా జిల్లాలో నా ఊరెంత! నా ఊరిలో నా యిల్లెంత! నా యింటిలో నేనెంత!" ఈ ప్రకారముగ ఆలోచించినచో ఇక గర్వమునకు, అహంకారమునకు చోటే లేకుండును.

9. అభ్యాస ప్రాబల్యముచే మనుజుడు సమ్యక్-దృష్టిని చక్కగ పెంపొందింప జేసికొనవలెను. నామరూపము

లను మిథ్యగను అధిష్ఠానమగు ఆత్మను నిత్యముగను వీక్షించుచు దృశ్యము ఏనాటికైనను మరుగైపోవునని భావించి, భోగలాలసను పరిత్యజించి, విషయములయెడల విరక్తిగలిగి ఆత్మోన్ముఖుడు కావలయును. ఇట్టి సమ్యక్-దృష్టిచే క్రమముగ సాధకుడు పరబ్రహ్మస్వరూపుడై విలసిల్లును.

10. పుటముచే మట్టముబంగారము మేలిమి బంగారముగ మారునట్లు సామాన్యుడగు జీవుడు నిరంతర ఆత్మ పరిశోధనచేతను, తీవ్రవైరాగ్యముచేతను సాక్షాత్ శివుడుగ మారిపోగలడు. నరుడు నారాయణుడై చెన్నొందగలడు. బద్ధుడు ముక్తుడై విలసిల్లగలడు. అట్టి స్వారాజ్యస్థితి యత్నశీలునకే లభించును గాని ఏ సాధనము చేయని సోమరికి కాదు.

11. ఇంటిలో దొంగలు ప్రవేశించి దొరలవలె మెలగుచున్నారు. ఆ దొరలను దొంగలని గ్రహించుటలోనే ఉన్నది మానవుని విజ్ఞత. ఏ క్షణమందు వారు దొంగలుగ ఎఱుంగబడుదురో ఆ క్షణమందే వాడు పలాయనము చిత్తగించుదురు. కామక్రోధాద్యసురవృత్తులన్నియు యీ రీతిగనే బహుకాలము నుండియు జీవునియందు తిష్ఠవేసికొనియున్నవి. ముముక్షువగువాడు ఆ దుర్వృత్తు

లను చెండాడి హృదయమును నిష్కంటక మొనర్చుకొనవలెను. అదియే మోక్షస్థితి.

12. పరమాత్మ బింబము, విశ్వము ప్రతిబింబము. బింబము శాశ్వతమై, స్థిరమై, దేశకాలాదులకు వశముకాక యుండును. ప్రతిబింబము క్షణికమై, అస్థిరమై, దేశకాలాదులకు ఆధీనమైయుండును. కావున విజ్ఞుడగువాడు బింబభూతమగు పరమాత్మను ఆశ్రయించి దుఃఖరహితుడై జననమరణరూపశృంఖలములనుండి విముక్తిని బడయవలయునేకాని నామరూప ప్రపంచమును బట్టుకొనియే నిరంతరము కాలమును గడుపరాదు.

13. అంత్యకాలమున జీవుని రక్షించునదేదియో ముందుగనే యోచనచేసి దాని విషయమై తగు జాగ్రత్తలు గైకొనవలెను. ప్రాపంచిక విద్యావైదుష్యముగాని అధికార, సౌందర్య, కీర్తి ప్రతిష్ఠలుగాని, సంపదలుగాని యగు బాధ నుండి జీవుని తప్పించజాలవు. గోవిందు డొకడే శరణ్యము. కావున అట్టి పరమాత్మను ఎంత శీఘ్రముగ భజించిన అంత శ్రేయస్సును బడయగలడు.

14. అగాధమగు ప్రేమ, విశాలమగు హృదయము కలిగి యుండవలెను. ప్రేమ బంధువర్గమునకే పరిమితముగాక

చరాచర ప్రాణికోట్లన్నిటియందును విస్తరించవలెను. ప్రేమ ప్రవాహము పరిధులు త్రెంచుకొని పరవళ్ళు త్రొక్కుచు బయలుదేరి ప్రపంచమునంతను వ్యాపించవలెను. హృదయము విశాలమై పఱగవలెను. ప్రేమ దయ గలిగిన హృదయమే భగవన్నిలయమని జ్ఞప్తియందుంచుకొనవలయును.

15. బియ్యపుగింజపై పొట్టు ఉన్నంతవరకు అదితినుటకు ఉపయోగపడదు, రోటిలో వేసి దంచినపుడే, పొట్టు తొలగిపోయినపుడే ఉపయోగార్హమగును. అట్లే జీవుడు అజ్ఞానమను ఆవరణచే కప్పబడియున్నంతవఱకు తనకుగాని, ఇతరులకుగాని ఉపయోగపడడు. పుణ్యకార్యాచరణ, ధ్యానము, ఇంద్రియనిగ్రహము, మనస్సంయమము, ఆత్మవిచారణ మొదలగు పరమార్థక్రియలచే అజ్ఞానరూపమగు ఆవరణ తొలగిపోవ, జీవుడు అత్యంత నిర్మలుడై తాను తరించి యితరులనుకూడ తరింపజేయుచుండును. మరియు బియ్యపు గింజపై పొట్టు ఉన్నంతవఱకు అది మొలకెత్తుచునే యుండునట్లు అజ్ఞానమగు ఆవరణ యున్నంతవరకు జీవుడు జన్మపరంపర పొందుచునే యుండును. కావున అద్దానిని జ్ఞానముచే తొలగించివేసి జన్మరహితుడై పఱగవలెను.

16. చంద్రకళలు వృద్ధినొంది వృద్ధినొంది పౌర్ణమినాడు పరాకాష్ఠస్థితిని చేరుకొనునట్లు మానవుడు తన జీవితకాలమున స్వప్రయత్నముచే వికాశమొంది వికాశమొంది తుట్టతుదకు దేవుడుగా మారిపోవును. మానవుడు మాధవుడు కాగలడా యను సంశయము కొందరికి కలదు. ఆ సంశయమును మహర్షులు తమ జీవిత దిగ్దర్శనముచే పటాపంచలు చేసివైచిరి. అనవరత ప్రయత్నముచే మానవుడు తప్పక మాధవత్వమును సాధించివేయగలడు.

17. జీవుడు స్వతంత్రుడేకాని పరతంత్రుడు కాడు. యజమానియే కాని బానిస కాడు. ఎవడు తన ఇంద్రియములను. మనస్సును జయించుకొనునో అతడు సార్వభౌముడై జగత్తునకు ఏకచ్ఛత్రాధిపతియై విలసిల్లును. మఱియు ఆ జయింపబడిన ఇంద్రియములు తనకు మిత్రులుగా వ్యవహరించును. అట్లుకాక ఎవడు తన ఇంద్రియములను, మనస్సును జయించక వానికి లోబడిపోవునో అత్తఱి ఇంద్రియములు తనకు శత్రువులుగా వ్యవహరించును. కావున ప్రతివానికి మిత్రుడు తనలోనేకలడు. శత్రువు తనలోనేకలడు. ఇక్కారణమున ఇంద్రియజయము అత్యావశ్యకమై యున్నది.

18. దొంగపశువులు పగలుగాని, రాత్రిగాని ఇతరుల చేలలో పడి మేయుచుండును. బయట ఏ గడ్డి దొరకనో దాని కంటె మంచిగడ్డిని ఇంటియొద్దనే వేసి మేపినచో ఇక ఆ పశువులు బయటికి పోక ఇంటియొద్దనే మేయుచుండును. అట్లే క్షణికమై, నశ్వరమై, దుఃఖమిశ్రితమైనట్టి విషయానందము నుండి మనస్సును విరమింపజేయవలెననిన, అనంతమై, శాశ్వతమైనట్టి ఆత్మానందమునందు దానిని ప్రవేశపెట్టవలెను. ఒక్క పర్యాయము దానిని రుచి చూచినా ఇక మనస్సు దానిని వదలదు. కాబట్టి అట్టి ఆత్మానందమును గూర్చి చిత్తమునకు బోధించి బాహ్య విషయములనుండి దానిని మఱల్పవలెను.

19. మాయ మహా ప్రమాదకరమైనది. అది నెమ్మదిగా జీవుని యొద్దకు వచ్చి ఒకింత నెలవు సంపాదించుకొని పెరిగి పెరిగి తుదకు తనకు చోటిచ్చినవానినే అధోగతికి త్రోసివేయును. కావున కామముగాని, క్రోధముగాని హృదయములో ప్రవేశించిన వెంటనే కనిపెట్టివిచారణా బలముచే వానిని సమూలముగ తొలగించివేయవలెను.

20. ప్రేమ యను జలముచే ద్వేషమను అగ్నిని చల్లార్చివేయవలెను. వైరాగ్యమను శీతల వర్షధారలచే కామమను భీషణ దావాగ్నిని ఉపశమింపజేయవలెను. దయ,కరుణ,

సర్వభూత సమత్వము అను తోయముచే అసూయాగ్నిని అంతమొందింప జేయవలెను. ఈ ప్రకారమున ఏదియో యొక ఉపాయముచే హృదయమందలి భీకర విషాగ్నులను చల్లార్చివేయవలెనేగాని, వానిని ఇంకను ప్రజ్వలించులాగున చేయరాదు.

21. ఒక దానిని త్యాగము చేయనిదే ఇంకొక వస్తువు లభించదు. డబ్బు చెల్లించనిదే అంగడివాడు వస్తువును ఈయడు. అట్లే అన్ని లాభములకంటెను గొప్పలాభమై, జననమరణ దుఃఖవర్జితమై, నిరతిశయసుఖస్వరూపమైనట్టి ఆత్మప్రాప్తికొఱకు ఒకింత విషయసుఖమును పరిత్యజించవలసి యుండును. దానిని త్యజించుటకు ముముక్షువు వెనుదీయరాదు.

22. నిందాస్తుతులకు లోబడరాదు. మానవుడు ప్రాపంచిక ఝంఝామారుతములచే అటు నిటు చెదిరిపోవు చిన్న దీపకలశము కాదు. అచంచలమగు మేరుపర్వతమే తానని గుర్తించవలెను. ఒకడు తన్ను స్తుతించినచో ఆత్మ పెరుగదు. దూషించినచో తరుగదు. కావున దూషణ భూషణములను లెక్కచేయక పారమార్థిక అభ్యున్నతికై సమస్థితిని అభ్యసించవలెను.

23. బాహ్య పూజలతో బాటు అభ్యంతరపూజయు అలవాటు చేసికొనవలెను. అహింసాది సద్గుణములను పుష్పములచే ఆత్మదేవుని అర్పించవలెను. మానవుడు తాను సొంతమున నిర్మించుకొనిన సద్గుణరూప పుష్పమును భగవంతునకు అర్పణ చేసినచో అది అమోఘమైన అర్చన యగును. తన మనస్సును నిర్మలమొనర్చుకొని అట్టి నిర్మల మనఃకుసుమమును సర్వేశ్వరుని పాదపద్మములందు అర్పించవలెను.

24. కర్మ చేయుట గొప్పకాదు. చేసినను దానియందు తగులుకొనక యుండుటయే గొప్ప. దేహేంద్రియాదులు కర్మనాచరించుచున్నను నిర్వికారస్వరూపుడై యున్న తాను వానితో సంసక్తిని ఏకాలమందును బొందరాదు. బుద్ధికి సాక్షియై. బుద్ధికంటె పరమై వెలుగు ఆత్మయే తానని యెఱిగి. క్షేత్రజ్ఞ స్థానమందున్నవాడై, క్షేత్రమగు దేహేంద్రియాదులతో కార్యములు నెరవేర్చుకొనుచు అసంగుడై వర్తింపవలెను. అట్టివాడు ఎంత కర్మ నాచరించినప్పటికిని ఏమియు ఆచరించనివాడే యగును. కర్మబంధ మతనికి లవలేశమైనను ఉండనేరదు.

25. మాయ వట్టి మాటలచే లొంగునది కాదు. భయంకరములగు వ్యాఘ్రాది జంతువుల పెక్కు సాధనోపాయములచే, మనుజుడు వశపఱచుకొని వాటిని ఆడించునట్లు మనస్సును పెక్కు నియమములచే, వ్రతములచే, సాధనలచే, క్రమశిక్షణచే నెమ్మదిగ లోబఱచుకొనవలెను.

గురువులు, శాస్త్రములు దారి చూపుదురే కాని నడవవలసినది తానే యగును. కాపున సాధనను ఏకాలమందును వదలరాదు.

హరిః ఓమ్ తత్ సత్.

Each of us is heirapparent to the emperor of emperors. We are the substance of God Himself.

(మనము అల్పులము కాము). మనలో ప్రతివారును చక్రవర్తులకు చక్రవర్తి అయియున్నవానియొక్క వారసులమే యగుదుము. మనము సాక్షాత్ భగవంతుని స్వరూపమే అయియున్నాము.

స్వామి వివేకానంద.

ధరల పట్టిక

శ్రీ శుకబ్రహ్మాశ్రమ గ్రంథములు

1.	గీతామకరందము	50	00
2.	యోగవాసిష్ఠ రత్నాకరము	60	00
3.	Gitamakaranda (English)	50	00
4.	రామాయణ రత్నాకరము	40	00
5.	భాగవత రత్నాకరము	40	00
6.	భారత రత్నాకరము	40	00
7.	ఉపనిషద్రత్నాకరము	35	00
8.	గీతోపన్యాసములు	25	00
9.	మోక్షసాధన రహస్యము	25	00
10	పరమార్థకథలు	25	00
11.	బ్రహ్మచర్య విజయము	25	00
12.	ఆత్మానుసంధానము	15	00
13.	వాసిష్ఠ రామాయణము	15	00
14.	అధ్యాత్మ రామాయణము	15	00
15.	బ్రహ్మానంద వైభవము	15	00
16.	భజన కీర్తనలు	15	00
17.	అమృత బిందువులు	15	00
18.	శ్రీ భగవద్గీత (స్థూలాక్షరి)	15	00
19.	శ్రీభగవద్గీత (మూలము) కృష్ణునిరేవడు ప్లాస్టిక్ కవర్‌తో	4	00
20.	వివేకానంద సింహనాదము	3	00
21.	యమలోక వార్తలు	3	00
22.	శ్రీశ్రీవిద్యాప్రకాశానందగిరిస్వాములవారిజీవితచరిత్ర	6	00
23.	తత్త్వసారము	3	00

24.	మానసబోధ	3 00
25.	పాండవ గీత	2 50
26.	ఆధ్యాత్మ జడ్జిమెంటు	2 50
27.	ప్రణవపూజ	1 50
28.	గౌరిపూజా విధానము	1 50
29.	ద్వాదశమంజరి	1 50
30.	ఆధ్యాత్మిక హితోక్తులు	1 50
31.	మోక్షద్వారపాలకులు	1 50
32.	ధ్యానపద్ధతి	1 75
33.	ఆత్మతత్త్వ విచారణ	1 50
34.	వైరాగ్య సాధన	1 75
35.	మట్టిలో మాణిక్యము	1 75
36.	వేదాంతభేరి ఆధ్యాత్మిక మాసపత్రిక సం॥ర చందా	30 00
	శాశ్వత చందా	300 00
37.	శ్రీవిద్యాప్రకాశానందగిరిస్వాములవారి గీతోపన్యాసములు క్యాసెట్ ఒక్కొక్క అధ్యాయము గల క్యాసెట్	32 00
38.	తత్త్వసారము క్యాసెట్	32 00
39.	మానసబోధ క్యాసెట్	32 00
40.	తత్త్వగీత క్యాసెట్	32 00
41.	యతిగీత	32 00

గ్రంథములు కావలసినవారు క్రింది అడ్రసుకు వ్రాయండి

(పోస్టేజీ అదనం)

మేనేజరు

శ్రీ శుకబ్రహ్మాశ్రమము

శ్రీ శుకబ్రహ్మాశ్రమము పోస్టు

శ్రీకాళహస్తి-517640. చిత్తూరు జిల్లా.

https://archive.org/details@sudarshan_reddy330

https://archive.org/details/@sundarachitanyam_ysreddy

ఆత్మ బంధువులకు తెలియజేయునది ఏమనగా ARCHIVE ORG. లో post చేయబడిన videos &audios&pdf books&images అన్నీ (మీకు నచ్చి నవి) మీరు download చేసికొని మీరు whatsup ద్వారా share చేసికొన వచ్చు.

HOW TO DOWNLOAD INTERNET ARCHIVE ORG. FILES ON YOUR DESKTOP: GOOGLE DRIVE UPLOADED VIDEO LINK:

https://drive.google.com/file/d/13YLphZ4HECLjxNg8lBFhHJwj4zMMXqff/view?usp=drive_link

THIS IS BEST ADVANTAGE WITH ARCHIVE ORG.WEB.

MY UPLOADS ARCHIVES ORG. LINK:

https://archive.org/details/@sudarshan_reddy330

Sundara Chaitanya Telugu wiki link:

https://w.wiki/F7kt

swami Vidyaprakashananda giri Telugu wiki:

https://w.wiki/F8JA

VIEW OUR BHAKTI BLOG:

https://telugudevotionalswaranjali.blogspot.com/2026/01/how-to-download-internet-archive-org.html

https://archive.org/details/@sundarachitanyam_ysreddy/lists/1/chitanya-bhajans-

https://archive.org/details/@sudarshan_reddy330?query=swami+Sundara+Chaitanyananda

https://archive.org/details/@sudarshan_reddy330?query=swami+Vidyaprakashananda+giri